# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 300 మంగళవారం 18 జూన్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# ఘోర ప్రమాదం



3లో

- ఎక్స్‌ప్రెస్‌ని ఢీకొట్టిన గూడ్స్ రైలు.. గాల్లోకి లేచిన బోగీలు..
- ప్రమాదంలో 15 మంది మృతి.. మరో 60 మంది తీవ్రంగా గాయాలు
- బెంగాల్ రైలు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ
- గూడ్స్ రైలు డ్రైవర్, అసిస్టెంట్ డ్రైవర్, గార్డు మృతి
- బెంగాల్ రైలు ప్రమాద మృతులకు రూ.10 లక్షల నష్టపరిహారం
- తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు
- స్వల్పంగా గాయపడిన బాధితులకు రూ.50 వేలు

కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం కలకలం రేపింది. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లా చెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.





## ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు!

- వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు
- రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయం
- దీనిలో భాగంగానే క్షేత్రస్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణ
- దశలవారీగా పరిశీలన పూర్తిచేసి జూలై 1న కొత్త రిజిస్ట్రేషన్ చార్జీల ఖరారు

# వ్యవసాయం చేస్తేనే పెట్టుబడి

- రాష్ట్రంలో మొదలైన ఖరీఫ్ పంటల సాగు
- అడపదడపా కురుస్తున్న వర్షాతో సాగుబాట పట్టిన రైతులు
- భూమి ఉన్న రైతుందరికీ రైతబంధు పథకం ద్వారా పెట్టబడి సాయం అందించింది.
- ఎకరాకు రూ.5 వేలతో ప్రారంభించి.. గత యాసంగి పంట కాలం వరకు రూ.6 వేల చొప్పన చెల్లింది
- ఇక రైతుభరోసాను గత ప్రభుత్వలా అందిరికీ కాకుండా వ్యవసాం చేసే రైతులకు ఇవ్వాలని నిర్ణయం
- ఈమేరకు త్వరలో రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి దుని నిర్ణయం తీసుకునే అవకాశం




హైదరాబాద్

తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు మొదలైంది. అడపదడపా కురుస్తున్న వర్షాతో రైతుల సాగుబాట పట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు కసరత్తు చేస్తోంది. అయితే భూమి ఉన్న రైతుందరికీ రైతబంధు పథకం ద్వారా పెట్టబడి సాయం అందించింది. ఎకరాకు రూ.5 వేలతో ప్రారంభించి.. గత యాసంగి పంట కాలం వరకు రూ.6 వేల చొప్పన చెల్లింది. అయితే కొత్తగా ఏర్పడిన - మిగతా3లో



## రాహుల్ ససేమిరా..

- ప్రతిపక్ష నేతగా ముగ్గురి పేర్లు పరిశీలన
- విపక్ష నేతగా బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్ నిరాకరించినట్లు పార్టీ వర్గాల తాజా సమాచారం
- ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో 'ఇండియా' కూటమి 232 సీట్లు గెలుచుకోగా, వాటిలో కాంగ్రెస్ 99 సీట్లతో ఆధిక్యత చాటుకుంది.

# బీఆర్‌ఎస్‌కు కొత్త అధ్యక్షుడు!

- సీనియర్ నాయకలు హరీష్, ప్రవీణ్‌ల పేర్లు పరిశీలన?
- అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు కావడంతో ఒక్కసారిగా నిరాశకు గురైన భారత రాష్ట్ర సమితి నేతలు
- ఎమ్మెల్యేలు అంతా పక్క చూపులు చూస్తున్నారన్న ప్రచారం
- ఇలాంటి సమయంలో పార్టని కాపాడుకునేందుకు కేసీఆర్ ఫామ్ హౌస్‌లో మేథోమథనం
- తాను గౌరవాధ్యక్షుడిగా ఉండి... ఇతరులకు బాధ్యతలివ్వాలని ఆలోచిస్తున్న కేసీఆర్

హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి ఉనికి సమస్యల్లో పడింది. అసెంబ్లీ ఎన్నికల వరకూ బలంగా ఉన్న పార్టీ తర్వాత ఒక్క సారిగా వెనుకబడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలు కావడం.. తర్వాత ఐదు నెలలకే వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు కావడం భారత రాష్ట్ర సమితి నేతల్ని ఒక్క సారిగా నిరాశకు గురి చేసింది. పార్టీ భవిష్యత్ పై నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేలు అంతా పక్క చూపులు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో పార్టని కాపాడుకునేందుకు కేసీఆర్ ఫామ్ హౌస్‌లో మేథోమథనం జరుపుతున్నారు. తాను గౌరవాధ్యక్షుడిగా ఉండి... ఇతరులకు బాధ్యతలివ్వాలని ఆలోచిస్తున్నారని ఈ మేరకు - మిగతా3లో



## మోదీ హయాంలో పెట్రో ధరల పెంపు

- బీజేపీ, జేడీఎస్ గగ్గోలు పెడుతున్నాయి
- రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసన చేపట్టారు
- వారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం తగదు
- కర్నాటక సీఎం సిద్ధరామయ్య

# ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ఓ ఛానల్ ఎండీ శ్రవణ్ రావును త్వరలోనే అమెరికన్ నుంచి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నం
- ఈ కేసులో కీలకమైన టెక్నికల్ ఆధారాలను దర్యాప్తు బృందం సేకరణ
- కొండాపూర్‌లో కన్వర్జేన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో సోదాలు

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో తెలంగాణ పోలీసులు వేగం పెంచారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ఓ ఛానల్ ఎండీ శ్రవణ్ రావును త్వరలోనే అమెరికన్ నుంచి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసులో కీలకమైన టెక్నికల్ ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. కొండాపూర్‌లో కన్వర్జేన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ లో సోదాలు నిర్వహించారు. కన్జర్వేషన్ - మిగతా3లో



# ఘోర ప్రమాదం





**పశ్చిమ బెంగాల్**

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.
కాగా, అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.
ఇక ఈ ఘటనలో గూడ్స్ రైలు డ్రైవర్, అసిస్టెంట్ డ్రైవర్‌తో పాటు, కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ గార్డు మరణించారని రైల్వే బోర్డు చైర్మన్, సీఈవో జయ వర్మ సిన్హా వెల్లడించారు.

**పలు రైళ్లు దారి మళ్లింపు..**

రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. ఘటన సమాచారం అందుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. 19 రైళ్లను రద్దు చేశామని... మరో 9 రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వివరించింది. అందులో దిబ్రుఘడ్-న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, హౌరా-న్యూజల్పాయిగూరి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయని తెలిపింది. అలాగే రద్దు చేసిన రైల్వే సర్వీసులను ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ఈ రోజు ఉదయం చోటు చేసుకున్న ఈ రైలు ప్రమాదంలో 15 మంది మరణించారు. 33 మందికిపైగా గాయపడ్డారు

**బెంగాల్ రైలు ప్రమాద మృతులకు రూ.10 లక్షల నష్టపరిహారం**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. డార్జిలింగ్ జిల్లాలో ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రెండు రైళ్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధితులకు నష్టపరిహారాన్ని ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి నష్టపరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు (ఒక్కొక్కరికి), స్వల్పంగా గాయపడిన బాధితులకు రూ.50 వేలు నష్టపరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

**సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్ల రైలు ప్రమాదం !**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఇవాళ ఉదయం రైలు ప్రమాదం జరిగింది. కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి ఓ గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందగా, సుమారు 60 మంది గాయపడ్డారు. అయితే సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతా సమీపంలోని సీల్దాకు వెళ్తున్న సమయంలో.. రంగపాని స్టేషన్ వద్ద దుర్ఘటన జరిగింది. కాంచనజంగా రైలుకు చెందిన మూడు బోగీలు డిరేల్ అయ్యాయి. కోల్‌కతా-సీల్దా రూట్‌లో ఆటోమెటిక్ సిగ్నల్ వ్యవస్థ ఉన్నది. అయితే ఈ రూట్ ఎప్పుడూ బిజీగా ఉంటుంది. పాపులర్ హిల్ స్టేషన్ డార్జిలింగ్ కూడా ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలోనే ఉంటుంది. రైలు ప్రమాదంలో గూడ్స్ రైలు లోకోపైలెట్, అతని అసిస్టెంట్‌తో పాటు కాంచనజంగా రైలు గార్డు మృతిచెందారు. పది రైళ్లను దారి మళ్లించారు. సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. అంటే సిగ్నల్ వ్యవస్థలో ఒక్కసారిగా వోల్టేజ్ పెరగడంతో.. సిగ్నల్ మారి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మానవ తప్పిందం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని, సిగ్నల్‌ను పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే బోర్డు సీఈవో జయా వర్మ సిన్హా తెలిపారు. రైల్వే కోచ్‌ల్లో కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పశ్చిమ బెంగాల్ రైళ్లలోనూ ఆ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**బెంగాల్ రైలు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 'పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త చాలా బాధ కలిగించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.
మరోవైపు రైలు ప్రమాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాధితులకు సహాయం చేయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.
రైలు ప్రమాదస్థలికి బైక్‌పై కేంద్ర మంత్రి..

**రాజకీయాలకు సమయం కాదని స్పష్టీకరణ**

**డార్జిలింగ్:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరుకుంది. సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి బైక్‌పై ఘటనా స్థలికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన వెంటనే నేరుగా క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

**సహాయక చర్యలు పూర్తి, దర్యాప్తునకు ఆదేశం**

రైలు ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని ఈ సందర్భంగా మీడియా మాట్లాడుతూ అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. "రెస్క్యూ ఆపరేషన్ పూర్తయింది. రెస్టొరేషన్ పనిపై దృష్టి సారించాం" అని తెలిపారు. ప్రమాద ఘటనపై విపక్షాల విమర్శలపై అడిగినప్పుడు..ఇది రాజకీయాలకు సమయం కాదని సున్నితంగా వారించారు. కాగా, రైలు ప్రమాద ఘటనలో మరణించిన వారిలో గూడ్స్ రైలు లోకోపైలట్, ఎక్స్‌ప్రెస్ రైలు గార్డ్‌తో సహా ముగ్గురు రైల్వే ఉద్యోగులు కూడా ఉన్నారని అధికారులు ధ్రువీకరించారు.

## రాహుల్ ససేమిరా..



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకోవడం, 'ఇండియా' కూటమి బలం కూడా పెరగడంతో 18వ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు తీసుకోనున్నారనే అంచనాలు బలంగా ఉన్నాయి. అయితే, విపక్ష నేతగా బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్ నిరాకరించినట్టు పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ముగ్గురి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. కుమారి సెల్జా, గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో 'ఇండియా' కూటమి 232 సీట్లు గెలుచుకోగా, వాటిలో కాంగ్రెస్ 99 సీట్లతో ఆధిక్యత చాటుకుంది. దీంతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత పోస్ట్ కాంగ్రెస్‌కు ఖాయమైంది. రాహుల్ ఆ బాధ్యతలు తీసుకుంటే ఆయనకు క్యాబినెట్ ర్యాంక్ లభించడంతో పాటు కూటమి నేతల మధ్య మంచి సమన్వయం సాధించే వీలుంటుందని కాంగ్రెస్ అభిప్రాయంగా ఉంది. అయితే అందుకు రాహుల్ సుముఖంగా లేరని తెలుస్తోంది. 2019లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న తర్వాత నుంచి రాహుల్ ఏ పదవిని చేపట్టేందుకు ఆసక్తి కనబరచడం లేదు.

## అజిత్ ధోవల్‌తో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ భేటీ





జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌తో (ఎన్ఎస్ఏ) అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. పరస్పర ప్రయోజనాలతో ముడిపడిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ఇరువురు చర్చించారు.
ఇరు దేశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధి బృందాలతోనూ ఎన్ఎస్ఏలు చర్చించనున్నారు. ఇక సీఐఐ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే ఇండియా-యూఎస్ ఐసీఈటీ రౌండ్‌టేబుల్ భేటీలోనూ వీరు పాల్గొననున్నారు. ఈ సమావేశానికి పరిశ్రమ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు, సీఈవోలు హాజరు కానున్నారు.

## త్వరలో నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు.. ఇన్‌చార్జీలను నియమించిన బీజేపీ



మహారాష్ట్ర, జార?ండ్, హరియాణా సహా జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి తర్వలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలకు బీజేపీ అధిష్ఠానం ఇన్‌చార్జీలను సోమవారం ప్రకటించింది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జీగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని నియమించింది. మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్, కో ఇన్‌చార్జిగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను నియమించగా.. హరియాణా బాధ్యతలను ధర్మేంద్ర ప్రధాన్, బిప్లబ్ కుమార్‌దేవ్‌లకు అప్పగించింది. ఇక జార?ండ్ బాధ్యతలను శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు హిమంత బిస్వా శర్మలను నియమించినట్లు తెలిపింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మోదీ హయాంలో పెట్రో ధరల పెంపు



రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని బీజేపీ, జేడీఎస్ గగ్గోలు పెడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసన చేపట్టారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం తగదని, పెట్రో భారాలు మోపిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించాలని హితవు పలికారు. నరేంద్ర మోదీ ప్రధాని కాగానే పెట్రోల్ ధరలను లీటర్‌కు రూ. 72 నుంచి రూ. 104కు పెంచారని, డీజిల్ ధరలను రూ. 58 నుంచి రూ. 92కు పెంచారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కూడా మోదీ ప్రభుత్వం పెట్రో ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపిందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రంలో వ్యాట్‌ను పెంచినా ఇప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కర్నాటకలో పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులోనే ఉన్నాయన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పోలిస్తే కర్నాటకలో పెట్రో ఉత్పత్తుల ధరలు ఇప్పటికీ తక్కువగానే ఉన్నాయని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు.

## వయనాడ్ వదులుకోనున్న రాహుల్.. కీలక ప్రకటనకు రెడీ

**న్యూఢిల్లీ:** పోటీ చేసిన రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉండటంతో కీలక ప్రకటనకు సిద్ధమవుతున్నారు. గాంధీ కుటుంబ నియోజకవర్గంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి సీటును ఉంచుకుని, కేరళలో గెలిచిన వయనాడ్ సీటును రాహుల్ వదులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనిపై సోమవారం సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ పార్టీ సమావేశమై ఒక నిర్ణయాన్ని ప్రకటించనుంది. రాహుల్ ఏ నియోజకవర్గాన్ని వదులుకుంటున్నారనే సమాచారాన్ని లోక్‌సభ సెక్రటేరియట్‌కు తెలియజేయడానికి ఇవాళే చివరిరోజు.

**వయనాడ్ నుంచి ప్రియాంక**

కాగా, రాహుల్ వదులుకోవాలనుకుంటున్న వయనాడ్ నియోజకవర్గం నుంచి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాని పోటీలోకి దించనున్నారని, తద్వారా ఈ సీటును కూడా కాంగ్రెస్ తిరిగి నిలబెట్టుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

**లోక్‌సభ విపక్ష నేత పగ్గాలు చేపడతారా?**

మరోవైపు, లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ ఆశిస్తుండగా, రాహుల్ మాత్రం ఇందుకు సుముఖంగా లేరని పార్టీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరిస్తే ఆయనకు క్యాబినెట్ ర్యాంకు హోదా, ఇండియా బ్లాక్ భాగస్వాముల మధ్య మంచి సమన్వయం సాధించేందుకు వీలున్నప్పటికీ ఆయన మాత్రం ఆ బాధ్యతను స్వీకరించేందుకు ఇష్టపడటం లేదని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియజేశారని కూడా తెలుస్తోంది.

## వీఐపీ సంస్కృతికి స్వస్తి పలికిన అస్సాం ప్రభుత్వం.. ఇకపై ప్రభుత్వ అధికారులు కరెంట్ బిల్లు చెల్లించాల్సిందే




వీఐపీ సంస్కృతికి స్వస్తి పలుకుతూ అస్సాం ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. జులై నుంచి రాష్ట్రంలోని ఉన్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు తమ విద్యుత్ బిల్లులను సొంత డబ్బుతోనే చెల్లించుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పష్టం చేశారు. తాను, ప్రధాన కార్యదర్శి జులై 1వ తేదీ నుంచి తమ విద్యుత్ బిల్లులను తామే చెల్లిస్తామని ప్రకటించారు. 'ప్రజలు చెల్లించే టాక్స్‌తో ప్రభుత్వ అధికారులకు విద్యుత్ బిల్లులు చెల్లించే వీఐపీ సంస్కృతికి ముగింపు పలుకుతున్నాం. నేను, ప్రభుత్వ కార్యదర్శి మా విద్యుత్ బిల్లులను జులై 1వ తేదీ నుంచి మేమే చెల్లిస్తాం. ఇలాగే జులై 2024 నుంచి ప్రభుత్వ ఉద్యోగులంతా తమ విద్యుత్ బిల్లులను వారే చెల్లించుకోవాల్సి ఉంటుంది' అని సీఎం పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. గువాహటిలోని రాష్ట్ర సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో జరిగిన ఓ వేడుకలో 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల గ్రిడ్ - కనెక్ట్ రూఫ్‌టాప్, గ్రౌండ్ - మౌంటెడ్ సోలార్ పీవీ సిస్టమ్, జనతా భవన్ సోలార్ ప్రాజెక్ట్‌ను సీఎం ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం హిమంత చెప్పారు. 'ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సోలార్ పవర్‌ను దశలవారీగా వినియోగించుకోవాలి. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో సౌరవిద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించాలి. విద్యుత్‌ను ఆదా చేయడానికి ముఖ్యమంత్రి సచివాలయం, హోం, ఆర్థిక శాఖలు మినహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద రాత్రి 8 గంటలకు విద్యుత్‌ను ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ చేయడానికి కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగా ఇప్పటికే 8 వేల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈ విధానం అమలు చేస్తున్నాం' అని సీఎం హిమంత వివరించారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ ప్రారంభించడం వల్ల అస్సాం సెక్రటేరియట్ కాంప్లెక్స్ రోజువారీ వినియోగం కోసం పూర్తిగా సోలార్-ఉత్పత్తి విద్యుత్‌పై ఆధారపడే దేశంలోనే మొట్టమొదటి సివిల్ సెక్రటేరియట్‌గా అవతరించనుంది. ఈ ప్రాజెక్ట్ నెలవారీ సగటున 3 లక్షల యూనిట్ల విద్యుత్‌ను అందిస్తుంది. ఇందుకోసం పెట్టిన రూ.12.56 కోట్ల పెట్టుబడి మొత్తం 4 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నెలవారీ పొదుపు సుమారు రూ.30 లక్షలు అని తెలిపారు.

# బీఆర్ఎస్‌కు కొత్త అధ్యక్షుడు!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ కీలక నేతలతో ఆయన సంప్రదింపులు పూర్తి చేశారని చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా హరీష్ రావును నియమించాలని కేసీఆర్ అనుకుంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ గౌరవాధ్యక్షుడిగా తాను ఉండి నడిపిస్తానని ప్రత్యక్షంగా పార్టీ ఫేస్‌గా హరీష్ రావు ఉండాలని కేసీఆర్ అనుకుంటున్నారు. ఈ మేరకు మాజీ సీఎం తనకు అత్యంత సన్నిహితులు, సీనియర్లతో సమాలోచనలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంతోపాటు ప్రభుత్వంలో కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్‌కు బీఆర్ఎస్‌లో 'మాస్ పల్స్' తెలిసిన నాయకుడిగా పేరుంది. కేటీఆర్ కాకుండా హరీషే ఎందుకు అన్న ప్రశ్న కూడా వస్తుంది. అయితే కేటీఆర్ కన్నా హరీష్ రావే ప్రస్తుతం మంచి చాయిస్ అనుకుంటున్నారు. గతంలో హరీష్ రావును నిర్లక్ష్యం చేశారన్న ప్రచారం జరిగింది. అందుకే తరచూ ఆయన పార్టీ మారబోతున్నారన్న పుకార్లు వస్తున్నాయి. అయితే హరష్ రావు మాత్రం ఎప్పుడూ అలాంటి పుకార్లకు బలం ఇచ్చేలా వ్యవహరించలేదు. కేసీఆర్ చెప్పింది చేస్తూ వెళ్లారు. పార్టీ వ్యవహారాల్లో కేటీఆర్ చాలా కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఆయన కన్నా.. ప్రస్తుత పరిస్థితుల్ని హరీష్ రావే చక్కదిద్దగలరని కేసీఆర్ గట్టి నమ్మకంగా ఉన్నారని చెబుతున్నారు. ఒక వేళ హరీష్ రావును అధ్యక్షుడిగా చేయలేకపోతే కేసీఆర్ మరో ఆలోచన చేస్తున్నారు. అదే దళిత అధ్యక్షుడు. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకోలేదు. దీనిపై ఇప్పటికీ ఇతర పార్టీల నేతలు విమర్శలు చేస్తూంటారు. ఈ కారణంగా బీఆర్ఎస్‌కు దళిత ఓటు బ్యాంక్ పెద్దగా లేదన్న అభిప్రాయం ఉంది. ఈ మైనస్‌ను చెరుపుకోవడంతో పాటు దళిత ఓటు బ్యాంక్‌ను సాధించేందుకు ప్రవీణ్ కుమార్‌నే అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే 'ఉభయ తారకం'గా ఉంటుందన్న కోణంలోనూ కేసీఆర్ సమీకరణాలు లెక్కపై చర్చలు జరుగుతున్నాయంటున్నారు. ఇలా ముందుకెళితే గతంలో ఉన్న మచ్చను పోగొట్టుకోవచ్చు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకోవచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నారు. ప్రవీణ్ కుమార్ కు దళిత వర్గాల్లో ఆదరణ ఉంది. స్వేరో పేరుతో ఆయన ఓ దళిత యువత తో కూడిన సైన్యాన్ని కూడా నడిపిస్తున్నారు. హరీష్ రావు లేకపోతే ప్రవీణ్ కుమార్‌లను అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టి తాను గౌరవ అధ్యక్షుడిగా రాజకీయాలను నడిపే అవకాశాలపై ఇప్పుడు



తీవ్ర స్థాయిలో చర్చిస్తున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బలంగా ఉండేది. ఆ బలం అధికారంలో ఉండటం వల్ల వచ్చి చేరిన నేతల వల్ల వచ్చింది. బీఆర్ఎస్ అసలుబలం.. తెలంగాణ ఉద్యమం.. తెలంగాణ సెంటిమెంట్. కానీ రాజకీయంగా బలపడే ప్రయత్నంలో కేసీఆర్ ఇలాంటి ఉద్యమకారుల్ని చాలా మందిని దూరం చేసుకున్నారు. హరీష్ రావు లేదా ప్రవీణ్ కుమార్‌లకు బాధ్యతలు ఇస్తే వారిలో చాలా మంది వెనక్కి తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. అయితే తెలంగాణ సెంటిమెంట్ పూర్తిగా తగ్గిపోయిన సమయంలో ఉద్యమ నేతలు ఎందుకు వెనక్కి వస్తారని.. ఏ పార్టీలో కంఫర్ట్ గా ఉంటే అక్కడే ఉంటారని.. రాజకీయ భవిష్యత్ ఉందనిపిస్తేనే ఎవరైనా వస్తారని.. అలాంటి అవకాశం ఉందని ఆశలు కల్పించాల్సి ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే కేసీఆర్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుని హరీష్ రావు లేదా ప్రవీణ్ కుమార్‌లకు ఇస్తారంటే... కేసీఆర్ మార్క్ రాజకీయాలను దగ్గరగా చూసిన వారు నమ్మడం లేదు. గతంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడల్లా కేసీఆర్ తాను రాజీనామా చేస్తానని ప్రకటించేవారు. ఆయనే ఉండాలని పార్టీ క్యాడర్ ఉద్యమం చేసేది. చివరికి క్యాడర్ కోరిక మేరకు తానే అధ్యక్షుడిగా ఉంటున్నానని ఆయన ప్రకటించేవారు. ఈ సారి కూడా అలాంటిదేదో జరుగుతోందని కొంత మంది నమ్ముతున్నారు. ఆయన వైదొలగాలంటే ఇంత చర్చ పెట్టేవారు కాదని చెబుతున్నారు. ప్రస్తుతం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులు, ఉద్యమ సహచరులతోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో లోతైన చర్చలు కొనసాగిస్తున్నారు. తన ఆలోచన బయటకు తెలియాలని.. తననే కొనసాగాలని పార్టీ క్యాడర్ నుంచి ఒత్తిడి రావాలన్న వ్యూహంతోనే కేసీఆర్ ఇలా చేస్తున్నారని .. తాను చర్చిస్తున్న వారి ద్వారా బయటకు తెలియాలనే వ్యూహమని అనుమానాలు కూడా ఉన్నాయి. త్వరలోనే పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఆ సమావేశంలో పార్టీ పూర్వ వైభవం కోసం తాను తీసుకోబోతున్న చర్యలేమిటో వివరించే అవకాశం ఉంది. అందులోనే కేసీఆర్ వైదొలుగుతారా లేకపోతే.. ఆయనే కొనసుగుతారా అన్నదానిపై స్పష్టత వస్తుంది.

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు!

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను సవరించాలని నిర్ణయించింది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు చేయనుంది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే క్షేత్రస్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణ ప్రారంభించింది. పాత విలువను సవరించి కొత్త విలువను అమలులోకి తెచ్చేందుకు ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. జూన్ 18న అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఈ శాఖ అధికారులు ప్రాథమిక సమావేశం నిర్వహించి కార్యక్రమం ప్రారంభిస్తారు. దశలవారీగా పరిశీలన పూర్తిచేసి జూలై 1న కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు ఖరారు చేస్తారు. మండల, జిల్లా స్థాయిలోని కమిటీల పరిశీలన అనంతరం ఆగస్టు నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు చేసేలా స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

**మార్గదర్శకాలు జారీ..**

గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల వారీగా మార్కెట్ విలువల సవరణ సందర్భంగా అనుసరించాల్సిన మార్గదర్శకాలను శనివారం స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే లాయండ్ రికార్డ్స్, పురపాలక శాఖ నుంచి సహకారం తీసుకోవాలని సూచించారు.

**గ్రామాల్లో కసరత్తు ఇలా..**

జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఉన్న గ్రామాలను గుర్తిస్తారు. అక్కడ వ్యవసాయేతర వినియోగానికి అనువైన ప్రాంతాలు, పరిశ్రమలు, సెజ్‌లు తదితర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ భూముల ధరలను లెక్కలోకి తీసుకుని మార్కెట్ విలువ నిర్ణయిస్తారు. భూముల ధరలు క్రమంగా పెరగడం లేదా తగ్గుతుండడాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తారు. జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలు ఆ రీతులను గుర్తిస్తారు.వ్యవసాయ భూముల విషయంలో




రెవెన్యూ, పంచాయతీ అధికారుల సూచనలు తీసుకుని బహిరంగ మార్కెట్ ధరలపై అంచనాకు వస్తారు.

**పట్టణ ప్రాంతాల్లో ఇలా..**

ఇక మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో స్థానిక ప్రాంతాలను అనుసరించి విలువను నిర్ధారిస్తారు. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారుల లాంటి ఏరియాల్లో ఆ ప్రాంతానికి అనుగుణంగా విలువను నిర్ణయిస్తారు. కాలనీలు, అంతర్గత రహదారుల ప్రాంతాలు, మౌలిక వసతులు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనూ పాత విలువతో పోల్చి అవసరమైతేనే సవరిస్తారు. పెంపు లేదా తగ్గింపు కూడా చేసే వీలు ఉంది. పురపాలక, నగరపాలక సంస్థల్లో కొత్తగా చేరిన గ్రామాల్లో స్థానిక విలువను బట్టి క్షేత్రస్థాయి ధరలను ప్రతిబింబించేలా సవరణ చేస్తారు. శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్న ఆయా శాఖల నుంచి రావాల్సిన బకాయిలు సమీకరిస్తున్నారు. ఈ క్రమంలో భూముల విలువ పెంపుపైనా దృష్టి పెట్టారు. భూముల విలువ పెంచడం ద్వారా రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఖజానాకు వచ్చే ఆదాయంలో మద్యం మొదటి స్థానంలో ఉండగా, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తర్వాతి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలోనే భూముల విలువ పెంచాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. తద్వారా భారీగా ఖజానాకు నిధులు వస్తాయని అంచనా వేస్తోంది.భూముల విలువ పెంపు విషయంలోనూ రేవంత్‌రెడ్డి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏపీలో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మూడు నాలుగుసార్లు భూముల విలువలు సవరించారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది కానీ, సామాన్యులకు ఎలాంటి లబ్ధి కలుగలేదు. దీంతోపాటు ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ అమలు కూడా మొన్నటి ఎన్నికల్లో జగన్ ఓటమికి కారణమయ్యాయి.

**విలువ ఉన్న ప్రాంతాల్లో పెంచాలి..**

భూముల విలువ పెంపు అంటే .. డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనే పెంచాలి. డిమాండ్ లేని ప్రాంతాల్లో భూముల విలువ పెంచితే అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. ఇందుకు జగన్ చేసిన ప్రయోగమే నిదర్శనమంటున్నారు. జూన్ 15 లేదా 18న నిర్వహించే కేబినెట్ మీటింగ్‌లో భూముల విలువలు సవరించే అవకాశం ఉందని తెలుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**షెడ్యూల్ ఇదీ..**

జూన్ 18న రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సర్వే అధికారులో సమావేశం.
జూన్ 23న మార్కెట్ విలువల సవరణ పూర్తి.
జూన్ 25న పునః సమీక్ష
జూన్ 29న కమిటీ ఆమోదం.
జూలై 1న వెబ్‌సైట్‌లో సవరించిన విలువల ప్రదర్శిన.
జూలై 20 వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం.
జూలై 31న శాఖ వెబ్‌సైట్‌లో కొత్త ధరల అప్‌డేషన్.
ఆగస్టు 1 నుంచి సవరించిన ధరలు అమలు.

# రుణమాఫీ రోడ్ మ్యాప్ సిద్ధం...

అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. రుణమాఫీ సమర్థవంతంగా దీనిని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రుణమాఫీకి సంబంధించిన సకల సమాచారాన్ని ప్రభుత్వం సేకరించటమే గాక దీనిని పలు కోణాల్లో విశ్లేషించింది. ఈ సమాచారాన్ని త్వరలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ రూపంలో ముఖ్యమంత్రికి వివరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. పంద్రాగస్టులోగా ఏ ఒక్క రైతుకూ నష్టం కలగని రీతిలో రుణమాఫీ చేయాలనే దిశలో కసరత్తు చేస్తున్న అధికారులు.. ముందుగానే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు.రుణామాఫీ మీద కసరత్తు చేసే క్రమంలో తెలంగాణ ఆర్థిక శాఖకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు.. జూన్ మొదటి వారంలో మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో రెండు రోజులు పర్యటించి, ఇటీవల అక్కడ జరిగిన రుణమాఫీపై అధ్యయనం చేశారు. 2019లో మహారాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే షేట్కారీ ఖర్జ్ ముక్తి యోజన పేరుతో ఏకకాలంలో రూ.2 లక్షల లోపున్న రూ. 20,500 కోట్ల రుణాలను రద్దు చేసింది. అలాగే, 2018లో నాటి కాంగ్రెస్ సర్కారు రూ.18,000 కోట్ల రుణమాఫీ చేసింది. ఈ రెండు రాష్ట్రాలలో సహకార శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రకటించి, రుణమాఫీ చేశారు. రైతుల పేరుమీదున్న రుణాలను నోడల్ ఏజెన్సీకి బదిలీ చేసి, దానికి ప్రభుత్వం పూచీ ఇచ్చి, నెలనెలా ప్రభుత్వ ఖజానా నుంచి కొంతమొత్తాన్ని బ్యాంకులకు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక్కడా అదే పద్ధతిని పాటిస్తూ, ఆర్థిక లేదా వ్యవసాయ శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రకటించే అవకాశం ఉంది. రుణమాఫీకి సంబంధించి కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకాన్నీ అధికారులు అధ్యయనం చేశారు. తెలంగాణ నుంచి ఆ పథకం లబ్ధిదారుల జాబితాలనూ తయారుచేశారు.కష్టాలలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తెచ్చిన ఈ పథకం ద్వారా నిజమైన రైతులకు మేలు జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా లేని, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వర్గాలను ఈ పథకం నుంచి మినహాయించాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్రం అమలు చేస్తు?న్న పీఎం కిసాన్ పథకాన్ని దీనికి ఉదాహరణగా వారు చూపుతున్నారు. పీఎం కిసాన్ నియమావళి ప్రకారం.. మాజీ, ప్రస్తుతం రాజ్యాంగ పదవుల్లో కలిగినవారు, మాజీ, ప్రస్తుత మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కుటుంబ సభ్యులు, మునిసిపల్ కార్పొరేషన్ మాజీ, ప్రస్తుత మేయర్లు, జిల్లా పరిషత్ మాజీ, ప్రస్తుత ఛైర్మన్ల కుటుంబాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఈ ఉద్యోగాల నుంచి రిటైర్ అయినవారి కుటుంబాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల మాజీ, ప్రస్తుత అధికారులు, నెలకు రూ.10 వేలకు మించి ప్రభుత్వ పెన్షన్ పొందేవారు, ఐటీ చెల్లింపుదారులు, ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్ట్‌లు ఈ పథకం కింద సాయం పొందటం వీలుకాదు. ఈ పథకపు నియమావళిని యధాతథంగా అమలు చేస్తే నిజమైన రైతులకు మేలు చేసినట్లవుతుందని కొందరు అధికారులు సూచించారు.తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ లబ్దిదారుల సంఖ్య 32.68 లక్షలుగా ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

-మొదటిపేజీ తరువాయి

ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో 3 సర్వర్లు, హార్డ్ డిస్కలతో పాటు 5 మాక్ మినీ డివైజ్‌లు సీజ్ చేశారు. సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్‌కు నోటీసులు ఇచ్చి పోలీసులు విచారించారు. ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన టెక్నికల్ ఆధారాలను పాల్ రవికుమార్ నుంచి పోలీసులు సేకరించారు. అదే సంస్థలో పనిచేసే సీనియర్ మేనేజర్ రాగి అనంత చారి, సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్ ఓలేటి సీతారాం శ్రీనివాస్‌లను స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో స్వాధీనం చేసుకున్న పరికరాలను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. పాల్ రవికుమార్ 160 సీఆర్పీసీ నోటీస్ జారీ చేసి స్టేట్ మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు.

## వ్యవసాయం చేస్తేనే పెట్టుబడి



-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పేరుతో రెండు పంటలకు కలిపి రూ.15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఇక రైతుభరోసాను గత ప్రభుత్వాలా అందిరికీ కాకుండా వ్యవసాం చేసే రైతులకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు కసరత్తు చేస్తోంది, ప్రభుత్వ ఉద్యోగలు, ఇన్‌కమ్ ట్యాక్ చెల్లించేవారు, ఎంపీలు, ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధలకు కూడా రైతు భరోసా ఇవ్వొద్దని నిర్ణయించింది. ఈమేరకు అర్హుల జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వ్యవసాయ భూమి ఉన్నా పంటలు సాగు చేయకుండా కౌలుకు ఇచ్చే యజమానులకు రైతుభరోసా ఇవ్వకూడాదని నిర్ణయించింది. ఈమేరకు త్వరలో రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి దుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక రైతు బీమా పథకాన్ని కూడా పంటుల సాగుచేసేవారికే వర్తింపజేయాలని భావిస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను 2020 నుంచి రాష్ట్రంలో అమలు చయడం లేదు. దీంతో రేవంత్ సర్కార్. తాజాగా రైతు బీమా అమలు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు కేంద్రానికి ప్రతిపాదన పంపించగా అందుకు కేంద్రం అంగీకరించింది. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈమేరకు పంట రుణాల మాఫీకి సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. అయితే రుణమాఫీ కూడా అందరు రైతులకు కాకుండా వ్యవసాయం చేసేవారికే వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల రుణాలు మాఫీ చేయొద్దని నిర్ణయింది. ఆగస్టు 15 వరకు రుణ మాఫీ చేస్తామని రేవంత్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు.

## ఏరియల్ సర్వే లైన్స్‌తో ట్రాఫిక్ నియంత్రణ



**హైదరాబాద్ :** తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య వాహనదాలు నరకం అనుభవిస్తున్నారు. ఇక వర్ష పడితే కిలోమీటర్ ప్రయాణానికి కూడా గంట సమయం పడుతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య పరిష్కాఆనికి సైబరాబాద్ పోలీసులు కొత్త విధానం అమలు చేస్తున్నారు. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు గతంలోనూ అనేక ప్రయత్నాలు చేశారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ తగ్గినా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు సైబరాబాద్ పోలీసులు సిద్ధమయ్యారు.ట్రాఫిక్ నియంత్రణకు ఏరియల్ సర్వేలైన్స్ ద్వారా ట్రాఫిక్ పరిష్కరించనున్నారు. ఇందుకు అత్యాధునిక సాంకేతిక ఉన్న అడ్వాన్స్‌డ్ డ్రోన్ కెమెరాలను ఉపయోగించాలని నిర్ణయించారు. 100 మీటర్ల రేడియస్‌లో నుంచి డ్రోన్ కెమెరాను ఎగురవేసి ట్రాఫిక్ జంక్షన్ దగ్గర పరిస్థితిని పర్యవేక్షించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడాయేని అంటున్నారు.హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో అత్యంత రద్దీగాఉండే ప్రాంతం సైబరాబాద్ ఐటీ కారిడార్. ప్రతీరోజు ఇక్కడ ట్రాఫిక్ సమస్య సర్వసాధారణం. వర్షం కురిస్తే సమస్య మరింత పెరుగుతుంది. వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే సైబరాబాద్ పోలీసులు ఈ కొత్త డ్రోన్ టెక్నాలజీని వినియోగించనున్నారు. రద్దీగా ఉండే జంక్షన్లను టార్గెట్ చేసుకొని 100 మీటర్స్ రేడియస్ పరిధిలో ఈ డ్రోన్ కెమెరాను ఎగరవేసి ఇది చూపించే విజువల్స్ ఆధారంగా త్వరితగతిన సమస్య పరిష్కరిస్తారు.డ్రోన్ టెక్నాలజీతో ట్రాఫిక్ సమస్యతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగి వెంటనే ఘటన స్థలానికి త్వరితగతిన పోలీసులు చేరుకునేందుకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. డ్రోన్ కెమెరాల ద్వారా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పోలీసులు వీక్షిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత పోలీసులను పంపించి ట్రాఫిక్ క్లియర్ చేయడంతోపాటు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తారు. ఇక రోడ్లపై ట్రాఫిక్ సమస్య ప్రారంభం కాగానే సమీపంలోని ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించి క్లియర్ చేస్తారు.

## తెలంగాణలో అప్పటి వరకు వానలే..!

ఈ నెల 23 వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గాలులతో వర్షం కురుస్తుందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 18 నుంచి 24న ఉదయం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, సంగారెడ్డి, భువనగిరి, కొత్తగూడెం, ఖమ్మంతో పాటు పలు జిల్లాలతో పాటు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

# విప్లవోద్యమాన్ని పెడదోరణి పట్టించిన కూర రాజన్న బహిరంగ క్షమపణలు చెప్పాలి

**సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్.**

**కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి కరపత్రాల ఆవిష్కరణ**

**హైదరాబాద్ :** గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల లాంటి ఎందరో నిరాయుదులైన విప్లవకారులపై కొనసాగించిన నరహంతక హత్యా రాజకీయాలు, బెదిరింపులు, భౌతిక దాడులు, రాజకీయ తప్పిదాలపై జనశక్తి కూర రాజన్న నేడయిన నిజాయితీగా ఆత్మవిమర్శ చేసుకొని, విప్లవ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లా రెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఆ పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లెప్రభాకర్ ప్రసంగిస్తూ కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘనోద్యమం పెడదోవ పట్టి, బలహీన పడడానికి, వివిధ సంస్థల విచ్ఛిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న అని ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేత లేని సమసమాజ స్థాపన కొరకు వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ(ఎం.ఎల్) పార్టీగా నిర్మితం అవుతున్న క్రమంలో ఆతను అనుసరించ విప్లవ వ్యతిరేక అన్యవర్గదోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపర్చాయని అన్నారు. నేటికీ ప్రతిఘటన పోరాటం అనేక నిర్బంధాలను, ఆటుపోటులను ఎదుర్కొంటున్నదని గుర్తు చేశారు. రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ పరమైన అంతర్గత పోరాటంలో నిలబడలేక, విప్లవ సంస్కృతిలో రౌడీయిజం, గుండాయిజాన్ని చొప్పించారని అన్నారు. తనను ప్రశ్నించి, వ్యతిరేకించేవాళ్ళను సాయుధ ముఠా హత్యా రాజకీయాలకు, దాడులకు గురిచేసేవారని వెల్లడించారు. పార్టీలో ముందుకు వచ్చిన ప్రజస్వామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాజన్న, విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్ ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృతిని పెంచి, పోషించారని అన్నారు. ఇప్పటికైన ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వర్ధంతి సందర్భంగా ఆత్మవిమర్ష చేసుకోవాలని సూచించారు. కామ్రేడ్ సిపిరెడ్డి లాంటివారే తను చేసిన రాజకీయ, నిర్మాణ, వ్యక్తిగత తప్పిదాలపై బహిరంగంగా ఆత్మవిమర్ష చేసుకొంటూ విమోచన పత్రికలో ప్రచురించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. అలాంటి సిపిరెడ్డికి నిజమైన వారసుడిగా నిలబడి, విప్లవ అభిమానులకు, ప్రజానీకంకు క్షమాపణలు చెప్పి, విప్లవ నిబద్ధతను చాటుకోవాలని కోరారు. ఎం.వి.ప్రసాద్, వసంతక్కలతో పాటు ఇప్పటిదాకా భౌతిక దాడులల్లో మట్టుబెట్టిన వారందరికి విప్లవ జోహార్లు అర్పించాలని, లేనియెడల కూర రాజన్నను చరిత్ర క్షమించదని హెచ్చరించారు. అనంతరం 2024, జూన్-18 నుండి 25 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ప్రసాదన్న, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఘనంగా నిర్వాహించాలని పిలుపునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. మల్లెపల్లి ప్రభాకర్ తో పాటు ఈపై కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, తదితరులు పాల్గోన్నవారిలో ఉన్నారు.

# కమిషన్‌కు విచారణ జరిపే అర్హత లేదనతం కెసిఆర్ అవివేకానికి నిదర్శనం

**మెదక్ ఘటన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల తీరు సరికాదు**

**బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శ**



**హైదరాబాద్ :** విద్యుత్ విచారణ కమిషన్ ఎదుట మాజీ సిఎం కేసిఆర్ హాజరు కాకుండా, అసలు కమిషన్ కు విచారణ జరిపే అర్హత లేదంటూ విమర్శించడాన్ని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందా లు, పవర్ ప్లాంట్ల ఏర్పాటు అంశాలపై కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిన కమిషన్ ముందు కేసీఆర్ హాజరై వివరణ ఇచ్చి ఉంటే ఆయనకే గౌరవంగా ఉండేదని, అసలు వివరణ ఇవ్వకుండా, విచారణ కమిషన్ నే విమర్శిస్తూ... లేఖ రాయ డం విచారణ వ్యవస్థలను అగౌరవపరచడమే అని, పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసిఆర్ తీరు అప్రజాస్వామికమని మహేశ్వర్ రెడ్డి ఆక్షేపించారు. అసలు తన పాలనలో విద్యుత్ రంగంలో తప్పులే జరగకపోతే కమిషన్ ముందు హాజరై వివరాలు చెప్పడానికి కేసిఆర్ కు భయం ఎందుకని ప్రశ్నిం చారు. ఏకంగా విచారణ కమిషన్ నే తప్పుపడుతూ... మాజీ సిఎం కేసీఆర్ ఎదురుదాడి చేస్తుంటే...ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎందుకు స్పందించడం లేదనీ ప్రశ్నించారు. ప్రభుత్వం వేసిన కమిషన్ నే కెసిఅర్ తప్పు పడుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. విద్యుత్ రంగంలో అక్రమాలపై సీబీఐ విచారణతో అసలు వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మాజీ జడ్జీతో విచారణ కమిషన్ వేసిందో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు బయటకు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఇక ఈ విషయంలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి వాఖ్యలు సరికావన్నారు. కమిషన్, విచారణ వ్యవస్థలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పులు జరగనప్పుడు వాస్తవాలు కమిషన్ ముందు చెప్పడానికి భయం ఎందుకని ప్రశ్నించారు.

# నారాయణ్ సేవా సంస్థాన్ సేవా నిరతి ప్రశంశనీయం

**కొనియాడిన లోక్‌సభ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**సేవా సంస్థాన్ శిబిరంలో 600 మంది వికలాంగులకు కుత్రిమ అవయవాలు అందజేత**



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కింగ్ కోటిలోని ఈడెన్ గార్డెన్‌లో నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నారాయణ్ లింబ్ అండ్ కాలిపర్స్ ఫిట్‌మెంట్ క్యాంపు ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో తెలంగాణకు చెందిన 600 మందికి పైగా వికలాంగులకు 800 ఎగువ మరియు దిగువ అవయవాలు మరియు కాలిపర్‌లను అమర్చడం ద్వారా వారి జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరచడం ద్వారా సహాయం అందించబడింది. లబ్దిదారులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆనందం మరియు కృతజ్ఞతలు లోతుగా కదిలాయి.ఈ శిబిరాన్ని లోక్‌సభ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సామాజిక కార్యకర్తలు మాధవి లత, గౌరీశంకర్, కమల్ నారాయణ్ రాఠి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు, వికలాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాజస్థాన్‌కు చెందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని వికలాంగులకు సహాయం చేసేందుకు సంస్థాన్ అంకితభావంతో ఉన్నారని కొనియాడారు. ప్రత్యేక అతిథి మాధవి లత సంస్థాన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ అగర్వాల్ మరియు డైరెక్టర్లు వందనా అగర్వాల్ మరియు పాలక్ అగర్వాల్ వారి గొప్ప ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలియజేశారు మరియు వారికి తన మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. శిబిరానికి ఎంపీపీ అనిల్‌కుమార్ యాదవ్ అధ్యక్షత వహించి లబ్ధిదారుల ఆనందాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు.సంస్థాన్ అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ ఎంపీలు రెడ్డి మరియు యాదవ్, సామాజిక కార్యకర్త మాధవి లత మరియు అతిథులు మల్లికార్జున్ రావు, జస్మత్ భాయ్, అల్కా చౌదరి, ఉత్తమ్ దమ్రానీ మరియు రీదీష్ జాగీర్దార్‌లతో సహా ప్రముఖులకు సాంప్రదాయ మేవారీ ఫ్యాషన్‌లో స్వాగతం పలికారు. అతను సంస్థాన్ యొక్క 39 సంవత్సరాల సేవ యొక్క అవలోకనాన్ని అందించాడు మరియు తరువాతి ఐదు సంవత్సరాల కోసం దాని దృష్టిని వివరించాడు. ఫిబ్రవరి 4వ తేదీ క్యాంపు తర్వాత హైదరాబాద్‌లో రెండోసారి నిర్వహిస్తున్న ఈ శిబిరం వారి స్వగ్రామానికి సమీపంలో ఉన్న వికలాంగులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా 600 మందికి పైగా వ్యక్తులు నారాయణ్ లింబ్స్ సహాయంతో తిరిగి నడిచారని అగర్వాల్ నివేదించారు. శిబిరంలో 400 దిగువ అవయవాలు, 50 ఎగువ అవయవాలు, 55 బహుళ అవయవాలు మరియు 45 కాలిపర్‌లను అమర్చారు. సంస్థాన్ నుండి 80 మంది సభ్యుల బృందం సేవలను అందించింది, వారికి 60 మంది వాలంటీర్లు వారి సహకారానికి సర్టిఫికెట్లు అందించారు. అదనంగా, హైదరాబాద్ ఆశ్రమం నుండి కంప్యూటర్ నైపుణ్యాలు, కుట్టు మరియు కళ మరియు క్రాఫ్ట్‌లలో శిక్షణ పొందిన 85 మంది పేద మరియు వికలాంగులకు సర్టిఫికేట్‌లను కూడా ప్రదానం చేశారు.క్యాంపు కోఆర్డినేటర్లు అచల్ సింగ్ భాటి, రోహిత్ తివారీ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐశ్వర్య త్రివేది నిర్వహించారు.

# అశ్వాపురం కేంద్రంగా బెల్ట్ దందా ..

**బినామీలుగా గిరిజనులు..**

**బాటిల్‌కు రూ.20 నుంచి 30 వరకు అదనపు రేట్లు..**

**గుడుంబా కి మొగ్గు చూపుతున్న మద్యం ప్రియులు ...**

**నిద్రావస్థాలో విజిలెన్స్ అధికారులు ...**

**జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి ..**

**కొత్తగూడెం:** వైన్ షాపు టెండరు దక్కించుకున్న లబ్ధిదారులు అంతా ఒక్కటై అశ్వాపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేని ప్రైవేటు స్టాక్ పాయింట్ ని ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులకు క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారు .ఒక్కొక్క వైన్ షాప్ కి వందకి పైబడి బెల్ట్ షాపులను ఏర్పాటు చేసుకొని ఈ దందా సాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాంయి.ఒక క్వాటర్ కి రూ.20 నుంచి 30 వరకు అధిక రేట్లకు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.గ్రామీణ ప్రాంతాలతో పాటు నగరంలోనూ బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. గతంలో గ్రామాలు, నగర శివారుల్లో ఈ దందా జోరుగా సాగేది. ప్రస్తుతం నగర నడిబొడ్డులోని కాలనీల్లో సైతం నడుస్తోంది. గతంలో గుడుంబా అమ్మకాన్ని, బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం వారికి ఉపాధి కల్పించింది. ప్రభుత్వం నుంచి ఉపాధి లబ్ధి పొందిన వారు సైతం బెల్ట్ దందాను ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఇదంతా వైన్ షాపుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు లిక్కరు దందాను కొనసాగించేందుకు బెల్ట్ షాపులను వారే ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. వైన్ షాపులు సరుకు చేరవేస్తూ దానిపై కమిషన్లు ఇస్తూ కొత్త తరహాలో బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ దందాను కట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం గమనార్హం పినపాక నియోజకవర్గం లోని పల్లెల్లో, మారుమూల గ్రామాలలో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. చీప్ లిక్కర్ అధికంగా ధరలు పెరగటం పెరగడంతో నియోజకవర్గంలోని మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబా కేవలం గ్రామాలు పల్లెలు, పరిమితం కాకుండా పట్టణాలకు సైతం పాకింది.సరుకు భారీగా తీసుకువస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. ఇదంతా ఎక్సైజ్, పోలీసుశాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది కనుసన్నల్లోనే దందా సాగుతుందనే విమర్శలు వస్తున్నాయి. సరిహద్దు ప్రాంతాలే కాకుండా జిల్లా నలుమూలాల గుడుంబా, దేశిదారు అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో జిల్లాలో మద్యం అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మద్యం వ్యాపారులు సైతం చెబుతుండడం గమనార్హం. గుడుంబా, దేశిదారు సరఫరాపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్టవేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు నిద్రావస్థ నుండి మేల్కోని ప్రజలను కాపాడాలని,దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు ప్రజాసంఘాలు కోరుకుంటున్నారు.

## రెసిడెన్షియల్ కళాశాలలో వర్కర్ ఆత్మహత్య



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో మల్టీ పర్పస్ వర్కర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇచ్చోడ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని టీటీడబ్ల్యూయూఆర్జీసీ బాలుర కళాశాలలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీకి చెందిన కుమ్ర నాందేవ్(56) గత ఆరు సంవత్సరాల నుండి మల్టీ పర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసై వింతగా ప్రవర్తిస్తున్నాడని, వింతగా ప్రవర్తిస్తూ జీవితం పై విరక్తి చెంది సోమవారం తెల్లవారుజామున టీటీడబ్ల్యూయూఆర్జీసీ డైనింగ్ హాలులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకుని పనిచేసుకుంటున్నారా.. అయితే జర జాగ్రత్త!

**హైదరాబాద్ :** ల్యాప్‌టాప్స్ ఇప్పుడు మన జీవితాల్లో విడదీయరాని భాగమైపోయాయి. ల్యాప్‌టాప్ అంటారు కాబట్టి, దీన్ని చాలామంది ఒడిలో పెట్టుకుని హాయిగా పనిచేసుకుంటూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఉంటాయట. ముఖ్యంగా పురుషుల విషయంలో ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకోవడం వల్ల వృషణాల ఉష్ణోగ్రత పెరుగుతుంది. అంతేకాకుండా వృషణాలు ఎలెక్ట్రో మ్యాగ్నెటిక్ రేడియేషన్‌కు గురవుతాయి. ఉష్ణోగ్రత పెరుగుదల పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, నాణ్యత మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది. మిగతా శరీర భాగాలతో పోలిస్తే వృషణాల దగ్గర ఉష్ణోగ్రత రెండు మూడు డిగ్రీలు తక్కువగా ఉంటుంది. ఇందులో ఏ మాత్రం పెరుగుదల కనిపించినా అది పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. ఈ విషయంలో ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ? ల్యాప్‌టాప్‌లను డెస్కులపైనో, టేబుల్‌పైనో పెట్టి పనిచేసుకుంటే మంచిదని నిపుణుల సలహా.

## హైదరాబాద్ ను బేస్ చేసుకొని అల్లర్లు సృష్టించడానికి బిజెపి కుట్ర చేస్తుంది

**రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి పుష్పలీల**

**హైదరాబాద్ :** సెక్యులర్ దేశమైన భారత దేశం లో అన్ని మతాలకు , వర్గాలకు సమాన హక్కుకున్నాయని,కాని జంతు బాలి నిషేధం పేరుతో ఒక బ్వర్గం వారు ఎంకోవర్గం వారిపై దాడులకు పాల్పడట పట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి పుష్పలీల ఆందోళన వ్యక్తం చేసారు.ఎందుకు ప్రత్యక్ష నిదర్శనం నిన్న మేమేదాక్ లో జరిగిన సంఘతననే నన్నారు.సోమవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇట్టి దాడులకు బిజెపి పార్టీ అండగానిలిచి హైదరాబాద్ ను బేస్ చేసుకొని అల్లర్లు సృష్టించడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు.వీరి పట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుష్పలీల హెచ్చరించారు. విద్యుత్ కొనుగోళ్ల స్కామ్ లో నన్ను కూడా అరెస్ట్ చేస్తారని కేసీఆర్ కు భయం పట్టుకుందని అన్నారు.ఫోన్ ట్యాపింగ్,విద్యుత్ అక్రమాలు చేసిన నాయకులను కేసీఆర్ విదేశాల లో పెట్టి ఇక్కడికి రానియ్యకుండా అడ్డుకుంటున్నాడని పేర్కొన్నారు.కూతురు కవిత కూడా నాకు భయం అవుతుందని జైల్లో ఏడ్చిందని వాళ్ళ నాయకులే చెప్తున్నారని తెలిపారు.నన్ను ప్రధాన మంత్రి ని చెయ్యమని కాళ్ళు మొక్కి మోడీ అధికారంలోకి వచ్చిండని ఎద్దేవా చేసారు.దమ్ముంటే ఈవీఎంలు లను తీసేసి ఎన్నికలకు వెళ్ళమని రాహుల్ గాంధీ చెప్పారని,కానీ ఈవీఎం లను నమ్ముకొని గెలిచిండు మోడీకి ఆ ధైర్యం లేదన్నారు.ఉక్రెయిన్ ప్రధాని ఎలెన్ మాస్క్ కూడా ఈవీఎంల తో అత్యంత ప్రమాదం అని చెప్పిన విషయాన్ని ఈ సందర్బంగా పుష్ప లీల గుర్తు చేసారు.చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి ఓడిపోవడానికి ఈవీఎం కారణమని చెప్పి మరీ ప్రూవ్ కూడా చేశాడన్నారు.తెలంగాణలో బిజీపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు.తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని,రాష్ట్ర అభివృద్ధి కొరకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## కోడెలను వేధించిన కర్మఫలం జగన్ రెడ్డిని వెంటాడుతోంది

**అమరావతి :** కోట్ల రూపాయల ఫర్నిచర్‌ను మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఇంట్లో పెట్టుకోవడం పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీస్తోంది. విపక్ష నేతలు దీనిపై విరుచుకు పడుతున్నారు. ఇంట్లో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌ను వేధించిన కర్మఫలం మాజీ సీఎం జగన్ రెడ్డిని వెంటాడుతోందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట్ల రూపాయల ఫర్నిచర్ ఇంట్లో పెట్టుకోవడం దారుణమన్నారు. ఒప్పుకుంటే తప్పు ఒప్పవుతుందా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు.దొరికిపోయాక ఫర్నిచర్ ఇస్తాం.. రేటు కడతాం.. అంటే నాడు ఒప్పుకోని చట్టం నేడు ఎలా ఒప్పుకుంటుందని నిలదీశారు. ఫర్నిచర్ కు కక్కుర్తి పడ్డ వాళ్ళు గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా లూటీ చేశారో అర్థమవుతుందని దేవినేని ఉమ అన్నారు. తనపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నవ్వుతారని కూడా లేకుండా జగన్ చేసిన ఈ పనిని దొంగతనం అంటారా? దోపిడీ అంటారా? చేతివాటం అంటారా? అనేది నాటి మంత్రివర్గ సభ్యులే చెప్పాలని దేవినేని ఉమ డిమాండ్ చేశారు..

## ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు

**విధులలో భాగముగా మానవత్వాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ**

**మహబూబాబాద్ :** పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు.అందుకు ఉదాహరణ నేడు నర్సింహులపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన సంఘటన. శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రథమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ . జాటోత్ పూల్ సింగ్ తండ్రి బగ్న 60 సంవత్సరాలు నివాసం వస్రం తండా గ్రామం, నర్సింహుల పేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com